క్లుప్తంగా

నేడు వెలుగు కార్యాలయంలో ఆడిట్

జే.పంగులూరు: మండల పరిధిలోని పంగులూరు వెలుగు కార్యాలయంలో నేడు మండల, గ్రామ సమాఖ్యకు సంబంధించిన 2023–24 ఆడిట్ జరగనున్నట్లు సోమవారం ఏపీఎం జ్యోతి ప్రసాద్‌బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలో 21 గ్రామాలకు గాను 38 గ్రామ సమైఖ్యలు, ఒక మండల సమైఖ్యకు సంబంధించి ఆడిట్ జరుగుతుందని తెలిపారు. 2023 ఏప్రిల్ నుంచి 2024 మార్చి వరకు జరిగిన లావాదేవీలకు ఆడిట్ జరుగుతుందని, దానికి సంబంధిత వీఓలు క్యాష్‌బుక్, తీర్మాణం బుక్, లెడ్జర్ బుక్కు, సీఐఎఫ్‌కు సంబంధించిన డాక్యుమెంట్లు తీసుకురావాలని ప్రకటనలో తెలిపారు.

సర్వసభ్య సమావేశం నేడు

మేదరమెట్ల: కొరిశపాడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం ఉదయం 11గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సమతవాణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో అన్ని శాఖల అధికారులు తమ శాఖల పనితీరుపై సమీక్ష ఉంటుందని అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తప్పక హాజరుకావాలని ఆమె కోరారు.

104 సేవలతో ఉపయోగాలు


కేవీపాలెంలో రోగులను పరీక్షిస్తున్న వైద్యాధికారి

బల్లికురవ: ప్రభుత్వ వైద్య వసతిలేని గ్రామీణ ప్రాంతాలకు 104 వాహనం ద్వారా అందిస్తున్న ఉచిత సేవలను వినియోగించుకోవాలని గుంటుపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి భారతి అన్నారు. సోమవారం కొమ్మినేనివారిపాలెం, గ్రామంలో ఉచిత క్యాంపులో భాగంగా వృద్ధులు బాలింతలు, గర్భిణులకు వివిధ రకాల పరీక్షలతో మందులు పంపిణీ చేశారు. సాయంత్రం క్యాంపుకురాలేని వృద్ధుల ఇంటికి వెళ్లి పరీక్షలు చేశారు. ఈక్యాంపులో వైద్య, ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో గ్రానైట్ లారీలు


పోలీసు స్టేషన్‌లో అప్పగించిన గ్రానైట్ లారీ

బల్లికురవ: పర్మిట్ లేకుండా అక్రమంగా తరలిస్తున్న రెండు గ్రానైట్ లారీలను సోమవారం గుంటూరు విజిలెన్స్ సీఐ శ్రీహరిరావు అదుపులోకి తీసుకున్నారు. బల్లికురవ సమీపంలోని ఈర్లకొండ నుంచి మార్టూరు వెళ్తుండగా స్థానిక రోడ్ల కూడలిలో సీఐ తనిఖీలో పర్మిట్ లేనట్లుగా గుర్తించి పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు. పర్మిట్ లేకుండా గ్రానైట్, మీటర్లు రాళ్లు, ముడిరాళ్లు, స్లాబులు ఎగుమతులు చేయటం చట్టరీత్యా నేరమన్నారు.

మూఢ నమ్మకాలు వీడాలి


సమ్మర్ క్యాంపులో విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న అతిథులు

అద్దంకి రూరల్: మూఢ నమ్మకాలు వీడి శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండాలని జేవీవీ బాపట్ల జిల్లా ఆరోగ్య సబ్ కమిటీ కన్వీనర్ కావూరి రఘచంద్ అన్నారు. స్థానిక కేఆర్కే డిగ్రీ కళాశాలలో 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు సమ్మర్ క్యాంపు నిర్వహించారు. క్యాంప్ మొదటి రో 25 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో జేవీవీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో జేవీవీ జిల్లా కమిటీ గౌరవ సభ్యుడు మన్నెం త్రిమూర్తి మాట్లాడారు.

ఎండ మండగా..
ముంజలు చల్లగా

- శీతల పానియాలకు పెరిగిన గిరాకీ
- తాటి ముంజలు, పుచ్చకాయలు, చెరుకురసాల వైపు జనం పరుగులు
- ఎండ వేడికి ఉపశమనం
- రోడ్ల వెంబడి వెలుస్తున్న తాత్కాలిక దుకాణాలు


ప్రధాన రోడ్డు పక్కన తాటి ముంజలు విక్రయాలు చేస్తున్న కర్షకులు

వేటపాలెం: గత రెండు మూడు రోజులుగా అకస్మాత్తుగా వర్షాలు పడటంతో కాస్త వాతావరణం చల్లబడిందని అనుకునే లోపే ఈరెండు రోజుల్లో సూరీడు మళ్లీ సుర్రుమంటున్నాడు. ఉదయం 7 గంటల నుంచే సూరీడు నిప్పులు కక్కుతున్నాడు. గ్రీష్మతాపం బెంబేలెత్తిస్తోంది. బయటకు అడుగేయాలంటే ఆలోచించాల్సిన పరిస్థితి వచ్చేసింది. మండే ఎండల నుంచి ఉపశమనం కోసం జనం కూల్ డ్రింకులు, మజ్జిగ, పండ్ల రసాలు కోసం తాగడానికి ఇష్ట పడుతున్నారు. వేటపాలెం ప్రధాన కూడళ్లలో, ప్రధాన రహదారుల వెంట పుచ్చకాయలు, కొబ్బరికాయలు, చెరకురసాలు, తాటి ముంజలు, మజ్జిగ వంటి వాటి అమ్మకాలు ఆశాజనంగా సాగుతున్నాయి.

పుచ్చ.. ఆరోగ్యానికి రక్ష

పుచ్చకాయలో బీ విటబిన్, పొటాషియం పుష్కలంగా ఉంటాయి. ఎలక్ట్రోలైట్లు సమృద్ధిగా లభిస్తాయి. పుచ్చకాయలో కొలెస్ట్రాల్ ఉండదు. ఎండ వేడికి ఎక్కువగా చెమట బయటకు పోయి నిస్తేజమైన శరీరానికి వీటి వల్ల కొత్త శక్తి లభిస్తుంది. పుచ్చకాయలో 92 శాతం ఆల్కలైన్, నీళ్లతో పాటు పీచు పదార్థం ఉండటం వల్ల శరీరానికి, మూత్రపిండాలకు మూత్రనాళాలకు ఎంతో ఉపయోగకరం. పుచ్చకాయ తినడం వల్ల మలబద్ధకం నివారణవుతుంది. ఇందులో ఉండే పీటాకెరోటిన్ రోగనిరోధక శక్తిని పెంచుతుంది. వృద్ధాప్యంలో వచ్చే అంధత్వ సమస్యను నివారిస్తుంది. కిడ్నీలో రాళ్లు ఉన్న వారికి కూడా ఉపయోగకరం. ఆస్తమా, మధుమేహం ,ఆర్థరైటీస్ సమస్యలకు ఉపశమనం లబిస్తుంది. సక్రమంగా రక్తప్రసరణ జరిగేలా చేస్తుంది. పుచ్చకాయ సౌందర్యానికి కూడా ఉపకరిస్తుంది. 100 గ్రాముల పుచ్చకాయలో 91.45 గ్రాముల నీరు, ఆరు శాతం చక్కెర, 30 కేలరీల శక్తి, 7.6 గ్రాముల పిండి పదార్థాలు, 0.6 గ్రాముల మాంసకృత్తులు, పొటాషియం, 12 కాల్షియం 7, సోడియం ఒక మిల్లీగ్రాము వంతున ఉంటుంది.

జోరుగా విక్రయాలు..

ప్రధాన రహదారుల వెంట పుచ్చకాయలు, కొబ్బరిబొండాలు, పళ్లరసాలు, చెరుకురసాల విక్రయాలు జోరుగా జరుతుతున్నాయి. ఎండలు మండేకొద్ది ఈవ్యాపారాలకు మంచి గిరాకీ ఉండ టంతో కొందరు ఈ వ్యాపారాల పట్ల మొగ్గుచూపుతున్నారు. ప్రధాన రోడ్ల వెంట దుకాణాలు ఏర్పాటు చేసుకొని వ్యాపారాలు నిర్వహిస్తున్నారు.


ఒన్‌వే రోడ్డులో చెరకు రసం విక్రయాలు


ప్రధాన రహదారి పక్కన పుచ్చకాయల వ్యాపారం

గ్రంథాలయాలు విజ్ఞానాలయాలు


అద్దంకి: బహుమతి అందుకుంటున్న విజేత


పుస్తకాలు చదివిస్తున్న బల్లికురవ లైబ్రేరియన్


సంతమాగులూరులో మాటాడుతున్న లైబ్రేరియన్


చినగంజాం గ్రంథాలయంలో విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ ఇస్తున్న ఉపాధ్యాయుడు

బల్లికురవ: గ్రంథాలయాలతో విజ్ఞానాన్ని పెంచుకోవచ్చని బల్లికురవ శాఖా గ్రంథాలయ గ్రంథపాలకుడు ఏ.రమేష్‌బాబు అన్నారు. వేసవి శిక్షణ తరగతుల్లో భాగంగా సోమవారం 15 మంది విద్యార్థులు గ్రంథాలయానికి వచ్చారు. గ్రంథాలయాన్ని విద్యార్థులు వినియోగించుకొని విద్యతోపాటు డ్రాయింగ్, పెయింటింగ్ మ్యూజిక్ క్యారమ్స్, స్పోకెన్ ఇంగ్లిషులో పట్టు సాధించాలన్నారు. 20 రోజులపాటు విద్యార్థులు ప్రతి రోజు ఉదయం 8 గంటలకల్లా గ్రంథాలయానికి రావాలని రమేష్‌బాబు కోరారు.

చిత్రలేఖనంతో ఉన్నత స్థితి..

అద్దంకి: చిత్రలేఖనంతో ఉన్నత స్థాయికి చేరవచ్చని లైబ్రేరియన్ సుగుణరావు అన్నారు. స్థానిక గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులను అందజేశారు. ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా గ్రంథపాలకుడు మాట్లాడుతూ ప్రకాశం పంతులు సాధారణస్థాయి నుంచి ఎదిగిన గొప్ప రాజకీయ నాయకుడని చెప్పారు. నేటి నాయకులు ఆయన్ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. డ్రాయింగ్ అర్టిస్ట్ కత్తి బలకోటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు తమ చదువుతోపాటు అదనపు అర్హతగా డ్రాయింగ్‌ను ఎంచుకుని ఉన్నత స్థితికి చేరుకోవచ్చన్నారు. అటువంటి వారు ఎందరో ఉన్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో 26 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

సంతమాగులూరు (అద్దంకి రూరల్): విద్యార్థి దశ నుంచే పుస్తకపఠనం అలవాటుసుకోవాలని సంతమాగులూరు శాఖ గ్రంథాలయ లైబ్రేరియన్ బాదం భాస్కర్‌రెడ్డి అన్నారు. సోమవారం శిబిరంలో ఆటల పోటీలు, కథలు చదించటం, స్పోకెన్ ఇంగ్లిష్‌లతో విద్యార్థులకు శిక్షణ ఇప్పించారు. కార్యక్రమంలో 38 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

చినగంజాం: శాఖా గ్రంథాలయంలో గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న ఉచిత వేసవి శిక్షణా తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటున్నారు. గ్రంథపాలకుడు అళహరి మోహన లక్ష్మీ నరసింహాచార్యులు ఆధ్వర్యంలో చినగంజాం శాఖా గ్రంథాలయంలో నిపుణులైన ఉపాధ్యాయులచే 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు వివిధ అంశాలపై శిక్షణ ఇస్తున్నారు. విద్యార్థులకు ప్రతి రోజు కంప్యూటర్, పెయింటింగ్, ఇంగ్లిషు, తెలుగు రీడింగ్, రైటింగ్, తెలుగు వర్ణమాల, కథలు చదవడం, నీతి వాక్యాలు వంటి వాటిపై శిక్షణ ఇచ్చి ఉచితంగా మెటీరియల్ సైతం అందజేస్తున్నారు. కార్యక్రమాన్ని జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడు సుద్దపల్లి నరసింహారావు, ఉపాధ్యాయులు యర్రవరపు రామాంజనేయులు, పల్లపోలు శ్రీబాబు తదితరులు నిర్వహిస్తున్నారు.

వేటపాలెంలో ఓటెత్తిన ఓటరు


ఓటేయడానికి భారీగా క్యూలో నిల్చున్న ఓటర్లు

- 2019లో 84.36 శాతం నమోదు
- 2024లో 82.61 శాతం నమోదు

వేటపాలెం: నియోజకవర్గంలో జరిగిన సాధారణ ఎన్నికల్లో ఓటర్లు పోటెత్తారు. ఈ నెల 13న సోమవారం జరిగిన ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవడంలో పోటీపడ్డారు. ఎండను సైతం లెక్కచేయకుండా వచ్చి ప్రజాస్వామ్యంలో తమకున్న బాధ్యతను నెరవేర్చుకున్నారు. సంక్షేమ ప్రభుత్వంలో లబ్ధిపొందిన లబ్ధిదారులు మళ్లీ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చేలా ఓటు వేశారని సమాచారం. వృద్ధులు, దివ్యాంగులు తదితర వర్గాలు ప్రభుత్వం చేసిన మంచిని మరువకుండా పోలింగ్ బూత్‌కు వచ్చి ఓటేశారు. వేటపాలెం మండలంలో మొత్తం 62,803 మంది ఓటర్లు ఉన్నారు. వీటిల్లో పోలైన ఓటర్ల వివరాలు. పోలింగ్ బూత్‌ల వారీగా..

పోలింగ్ స్టేషన్	మొత్తం ఓట్లు	పోలైన ఓట్లు
150 కొత్తపేట	838	590
151 కొత్తపేట	616	496
152 కొత్తపేట	722	456
153 కొత్తపేట	548	384
154 కొత్తపేట	592	380
155 కొత్తపేట	638	577
156 కొత్తపేట	1080	929
157 కొత్తపేట	965	714
158 కొత్తపేట	933	740
159 కొత్తపేట	686	580
160 కొత్తపేట	797	627
161 కొత్తపేట	1245	898
162 కొత్తపేట	634	514
163 కొత్తపేట	1261	1046
164 పాపాయిపాలెం	953	862
165 పాపాయిపాలెం	1159	1015
166 అక్కాయిపాలెం	1103	998
167 అక్కాయిపాలెం	816	761
168 అక్కాయిపాలెం	1127	1005
169 అక్కాయిపాలెం	708	624
170 కొత్తపాలెం	1031	927
171 కొత్తపాలెం	1011	875
172 చల్లారెడ్డిపాలెం	1399	1226
173 ఆమోదగిరిపట్నం	910	749
174 ఆమోదగిరిపట్నం	1272	983
175 ఆమోదగిరిపట్నం	1240	1065
176 ఆమోదగిరిపట్నం	996	822
177 దేశాయిపేట	1011	854
178 దేశాయిపేట	904	779
179 దేశాయిపేట	831	713
180 దేశాయిపేట	839	744
181 దేశాయిపేట	1129	850
182 దేశాయిపేట	809	708
183 దేశాయిపేట	1137	991
184 కఠారివారిపాలెం	861	766
185 కఠారివారిపాలెం	664	598
186 పొట్టిసుబ్బయ్యపాలెం	679	613
187 వేటపాలెం	1110	894
188 వేటపాలెం	751	635
189 వేటపాలెం	553	463
190 వేటపాలెం	854	747
191 వేటపాలెం	1049	870
192 వేటపాలెం	1175	941
193 వేటపాలెం	790	595
194 వేటపాలెం	543	395
195 వేటపాలెం	1068	910
196 వేటపాలెం	505	398
197 వేటపాలెం	664	558
198 వేటపాలెం	819	622
199 వేటపాలెం	1254	1019
200 వేటపాలెం	771	652
201 వేటపాలెం	878	759
202 వేటపాలెం	699	565
203 వేటపాలెం	771	666
204 వేటపాలెం	835	683
205 దేశాయిపేట	1060	925
206 పందిళ్లపల్లి	1121	973
207 పందిళ్లపల్లి	992	846
208 పందిళ్లపల్లి	692	617
209 పందిళ్లపల్లి	943	789
210 పందిళ్లపల్లి	961	833
211 పందిళ్లపల్లి	1025	791
212 పందిళ్లపల్లి	587	522
213 బచ్చులవారిపాలెం	1037	938
214 రామన్నపేట	1295	1122
215 రామన్నపేట	787	668
216 రామన్నపేట	827	686
217 రామన్నపేట	1261	1031
218 కొత్తరెడ్డిపాలెం	982	935

సేవా కార్యక్రమాలు అభినందనీయం


ఆర్థిక సాయం అందిస్తున్న వాకింగ్ సభ్యులు

చీరాల రూరల్: ఇంటర్నేషనల్ వాకర్స్, ఎస్ఆర్అండ్‌పీఎం హైస్కూలు, చీరాల వాకర్స్ అసోసియేషన్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని, భవిష్యత్తులో ఇటువంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని పలువురు వక్తలు కొనియాడారు. సోమవారం స్థానిక రోటరీ కమ్యూనిటీ హాలునందు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, ఇన్నర్‌వీల్ క్లబ్ జిల్లా ప్రతినిధి ఇస్తర్ల సుభాషిణి పుట్టినరోజును పురస్కరించుకుని ఎస్ఎంఎల్‌జె కాలేజిలో గ్రూప్–2 మెయిన్స్‌కు శిక్షణ పొందుతున్న అభ్యర్థుల మధ్యహ్న భోజనం నిమిత్తం రూ. 5,000లను నిర్వాహకులు పులగుర జయశీలరావు, కాలేజి ప్రిన్సిపల్ గారపాటి పుష్పరాజుకు అందజేశారు. అలానే మరో సభ్యులు ఎస్ఎఆర్ఆర్ హైస్కూలు హెచ్‌ఎం కొమ్మూరి వీరాంజనేయులు పుట్టిన రోజును పురస్కరించుకుని ప్రభుత్వాసుపత్రిలో మధ్యాహ్న భోజనం ఏర్పాటుకు పూర మస్తాన్‌రావు ట్రస్టుకు రూ. 2,500. మజ్జిగ చలివేంద్రానికి రూ. 2,500 అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు పోలుదాసు రామకృష్ణ, రోటరీ అధ్యక్షుడు మామిడాల శ్రీనివాసరావు, డాక్టర్ ఇస్తర్ల బాబురావు, చారుగుళ్ల ప్రసాద్, వెంకటస్వామి, డేగల తిరుపతిరావు, చింతా రమేష్, దండా నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

శింగరకొండ దర్శిని

అద్దంకి: క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయనం, వైశాఖ మాసం, స్వాతి నక్షత్రం, చతుర్దశి తిథి సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు చేస్తారని దేవస్థాన ఏసీ సుభద్ర సోమవారం తెలిపారు. క్షేత్ర ప్రాధాన్యం ఉన్న మంగళవారం ఆంజనేయ స్వామికి ఇష్టమైన ఆకు పూజ చేస్తే కోరిన కోర్కెలు నెరవేరుతాయని చెప్పారు. ఈ సందర్భంగా ఉదయం బిందె తీర్థం. మధ్యాహ్నం 1.00 గంట నుంచి 1.30 గంట వరకు పంచ హారతుల పూజ నిర్వహిస్తారు. సాయంత్రం 5.30 గంటలకు సువర్చలా సహిత దక్షిణాభిముఖ ప్రసన్నాంజనేయస్వామి ఉత్సవ మూర్తులకు పల్లకీ సేవ నిర్వహిస్తారు. రాత్రి 7 గంటల నుంచి 7.45 గంటల వరకు జరిగే ప్రదోషకాలార్చన అనంతరం ఆలయం మూసివేస్తారు.

24న మండల సర్వ సభ్య సమావేశం

చినగంజాం: మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 24వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు మండల పరిషత్ సమావేశ భవనంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ యాటీ వరప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల ఎంపీపీ కోమట్ల అంకమ్మరెడ్డి అధ్యక్షతన నిర్వహించే సమావేశం ఎన్నికల నియమావళికి లోబడి నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్నిశాఖల అధికారులు హాజరు కావాల్సిందిగా ఆయన కోరారు.

పెట్రోలు, డీజిల్ విక్రయాలపై నిషేధం

మార్టూరు: మార్టూరు సర్కిల్ పరిధిలోని పెట్రోలు, డీజిల్ బంకుల్లో బాటిళ్లలో విడి విక్రయాలను నిషేధిస్తున్నట్లు సీఐ ఎస్‌వీ రాజశేఖర్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల కమిషన్, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆయిల్ బంకుల్లో పెట్రోలు, డీజిల్ విక్రయాలు కేవలం వాహనాదరులకే విక్రయించాలని బాటిళ్లు, పీపాలు, డ్రమ్ముల ద్వారా విక్రయాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు.

పాదచారులకు మజ్జిగ పంపిణీ

పర్చూరు (చినగంజాం): మండలంలోని దేవరపల్లి గ్రామానికి చెందిన తోకల నాగయ్య, సుబ్బాయమ్మల జ్ఞాపకార్థం కుమారుడు తోకల కృష్ణమోహన్ సోమవారం 900 మంది పాదచారులకు, ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేశారు. స్థానిక రోటరీ క్లబ్ పర్చూరు ఆధ్వర్యంలో బొమ్మల సెంటర్‌లో గత 10 రోజుల నుంచి ఉచిత మజ్జిగ పంపిణీ నిర్వహిస్తున్న నేపథ్యంలో సోమవారం కృష్ణమోహన్ వారితో కలిసి మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు నాగభైరు శ్రీనివాసరావు, సభ్యులు గడ్డిపాటి శ్రీనివాసరావు, పాబోలు ఉదయభాస్కర్, కోట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


మజ్జిగ పంపిణీ చేస్తున్న కృష్ణమోహన్, రోటరీ సభ్యులు

అద్దంకిలో ఆమెనే కీలకం

- అత్యధికంగా పోలైన మహిళా ఓట్లు
- భారీ పోలింగ్ శాతం నమోదు
- సంక్షేమానికే ఓటేశామంటున్న మహిళలు

అద్దంకి: నియోజకవర్గంలో ఓటర్లు ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగంచుకోవడంతో భారీగా పోలింగ్ నమోదైంది. రాష్ట్రంలోనూ, జిల్లాలోనూ తనదైన ముద్రవేసుకుంది. నియోజకవర్గంలో మొత్తం 2,44,057 మంది ఓటర్లు ఉండగా ఇందులో 2,14,701 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వారిలో 1,24,475 మంది మహిళా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగంచుకోగా, 1,19,570 మంది పురుషులు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అయితే పోలైన ఓట్లలో పురుషుల కన్నా స్త్రీలు 4,905 అధికంగా ఉన్నాయి. దాంతో నియోజకవర్గంలో 89.35 ఓటింగ్ నమోదుతో అద్దంకి జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రంలోనూ తనదైన స్థానాన్ని కైవసం చేసుకుంది. దాంతో ఈ ఎన్నికల్లో పురుషుల కన్నా స్త్రీలు అధికంగా తమ ఓటు హక్కును వినియోగంచుకున్నారని స్పష్టంగా అర్థం అవుతోంది. నియోజకవర్గంలోని ప్రతి మండలంలోనూ మహిళా ఓటర్లే తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో, మహిళా చైతన్య ఓటు వైఎస్సార్ సీపీకీ అనుకూలమని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

సంక్షేమ పథకాలకు జై..

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల్లో మహిళలకు పెద్ద పీట వేడయంతో, ఆ పథకాల ద్వారా వచ్చిన ఆర్థిక సాయంతో తమ కుటుంబాలను మెరగుపరుచుకున్నారు. దాంతో వారి కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం కావడంతో ఈ ఎన్నికల్లో మహిళా ఓటర్ల ప్రభంజనం పథకాలకు కృతజ్ఞతననని విశ్లేషకులు చెప్పుకొస్తున్నారు. మరోసారి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని ఎక్కువ మంది మహిళలు ఓటు హక్కును వినియోగంచుకున్నట్లు అర్థమవుతోంది. అమ్మఒడి, ఆసరా, చేయూత, తదితర పథకాల ద్వారా ఎంతో మంది లబ్ధిదారులు పేదరికాన్ని జయించారు. మెరుగైన జీవితాన్ని గడిపేందుకు సహకరించిన ముఖ్యమంత్రి పట్ల తమ విశ్వాసాన్ని ఓట్ల ద్వారా వ్యక్తపరచినట్లు భావిస్తున్నారు.

పెరిగిన పోలింగ్ శాతం..

ఈ సారి నమోదైన పోలింగ్ శాతం ప్రత్యర్థు గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోంది. ఎన్నడూ లేని విధంగా పోలింగ్ శాతం నమోదు కావడం, అందులోనూ స్త్రీ ఓటర్ల శాతం అధికంగా నమోదు కావడం, వర్షంలోనూ వెనుదిరగక క్యూలో నిలబడి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటింగ్ కేంద్రాల వద్ద గంటల తరబడి క్యూలో నిలబడి ఓటు వేశారు. దాంతో అభ్యర్థులు ఎవరికివారు తమకే అధికంగా వచ్చిన ఓట్లు పోలయ్యాయని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

సంక్షేమానికే ఓటు..

అయితే పోలింగ్ సరళిని పరిశీలించిన విశ్లేషకులు సంక్షేమానికి ఓటర్లు పట్టం కట్టేందుకు ఓటెత్తారని, అత్యధిక పోలింగ్ నమోదు అయ్యేలా చేశారని భావిస్తున్నారు. విశ్లేషణలు ఎలా ఉన్నా, గతంలో కన్నా భిన్నంగా అద్దంకి ఓటర్లు అద్దంకిలో వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేసే విధంగాఓటు వేశారని భావించాల్సి వస్తోందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఏది ఏమైనా వచ్చే అసలైన ఫలితాలకోసం వచ్చే నాలుగో తేదీ వరకు వేచి చూడాల్సిందే మరి.


అద్దంకి: వర్షంలోనూ క్యూలైన్లో ఉన్న ఓటర్లు (ఫైల్)